# పత్రికా ప్రకటన

తేది.11.07.2017.

## కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన

విద్యాసంస్థలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు హాస్టళ్ళలో కొత్తగా చేరిన విద్యార్థులను ఆహ్వానించే వంకతో లేక పరిచయం చేసుకునే నెపంతో తోటి సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో చేస్తున్న వికృత చర్యల కారణంగా జూనియర్ విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ర్యాగింగ్ కారణంగా ఆసహనానికి, అవమానాలకు, అసౌకర్యాలకు గురైన విద్యార్థులు చదువు మానేయడం, బయటకు చెప్పుకోవడానికి వీలుకాని కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్న ఘటనలు దేశంలో అక్కడక్కడా జరుగుతున్నాయి. అలాగే కష్టపడి చదివి ఉన్నతమైన స్థానాలను సంపాదించాల్సిన కొంత మంది యువత ర్యాగింగ్‌కు పాల్పడి జైలుపాలై వారి భవిష్యత్తు అంధకారం చేసుకుని తల్లి దండ్రులను ఆవేదనలకు గురి చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు విద్యా సంస్థల్లో ర్యాగింగ్ వికృత చర్యల వలన కలిగే దుష్పరిణామాల గురించి అందరికీ తెలియజేసి సామాజిక స్పృహ కలిగించడంతో పాటు కమీషనరేట్ పరిధిలో ఉన్న విద్యాసంస్థల్లో ఎక్కడా ర్యాగింగ్ దుశ్చర్యలకు ఆస్కారం లేకుండా కళాశాల ప్రాంగణాల్లో ర్యాగింగ్‌పై పోస్టర్లు ప్రదర్శించడం మరియు కరపత్రాల పంపిణీ చేయడం ద్వారా, విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిరోధంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం తదితర చర్యలు చేపట్టి శాఖాపరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై ర్యాగింగ్ నిరోధంపై ది.11.07.2017న కమీషనరేట్ పరిధిలో ఉన్న కళాశాలల్లో పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కళాశాలలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్టళ్ళలో ర్యాగింగ్ అనాగరిక చర్యలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, చేపట్టవలసిన ముందస్తు జాగ్రత్తలు, ర్యాగింగ్ నిరోధక చట్టాలు, ర్యాగింగ్‌కు పాల్పడితే విధించే శిక్షలు, ర్యాగింగ్‌పై న్యాయస్థానాలు ఇచ్చిన మార్గదర్శకాలు, కళాశాలలు మరియు విద్యాసంస్థలలో యాంటీ ర్యాగింగ్ కమిటీలు, ర్యాగింగ్ నిరోధానికి ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు మరియు అధ్యాపకుల పాత్రపై అవగాహన కలిగించడం జరిగింది. అలాగే ర్యాగింగ్‌కు పాల్పడి శిక్షలు పడిన వారు భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని, విద్యార్థులు చదువుపై దృష్టి సారించి తల్లి దండ్రులు గర్వపడే విధంగా వృద్ధిలోకి రావాలని అవగాహన కలిగించారు.

ఎవరైనా ర్యాగింగ్‌కు గురైతే ధైర్యంగా ముందుకు వచ్చి సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు గాని పోలీస్ కంట్రోల్ రూం ఫోన్ నంబర్ 100కు గానీ **4th Lion** మొబైల్ యాప్ ద్వారా గాని సమాచారం అందిస్తే ర్యాగింగ్‌కు పాల్పడిన వారిని ఉపేక్షించకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

అలాగే ఈ మధ్య కాలంలో విద్యార్థులు మరియు యువత ముఖ్య లక్ష్యంగా కొన్ని అంతర్ రాష్ట్ర మాదకద్రవ్యాల ముఠాలు దేశంలో పలు ప్రాంతాల్లో వివిధ రకాల మాదకద్రవ్యాలు పెద్ద ఎత్తున సరఫరా చేస్తున్నట్లు పలు ప్రచార మాధ్యమాల్లో వస్తున్న వార్తలను దృష్టిలో ఉంచుకుని చట్ట విరుద్ధమైన మాదక ద్రవ్యాల వినియోగం ద్వారా ఎదురయ్యే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది.

ఆటవిడుపుకోసం లేదా తోటి స్నేహితుల బలవంతం కారణంగా ప్రాణాంతకం అయిన మాదక ద్రవ్యాలు అలవాటు చేసుకునే యువత క్రమేమి దానికి బానిసలుగామారి శారీరికంగా మరియు మానసికంగా రోగాలపాలవుతారని, కాబట్టి విద్యార్థులు మరియు యువత అప్రమత్తంగా వ్యవహరించి ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని, హితవు పలుకుతూ... ఇటువంటి మాదక ద్రవ్యాల కార్యకలాపాలు ఎక్కడైనా మీదృష్టికి వస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి సహకరించాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

**(1) పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల, (2) ఉయ్యూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో నారాయణ జూనియర్ కళాశాల, (3) టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పొట్టి శ్రీ రాములు ఇంజనీరింగ్ కళాశాల నందు, (4) సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో శారధ డిగ్రీ కళాశాల, (5) ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో జాయినెట్ కళాశాల, మరియు (6) సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మాంటిస్సోరి కళాశాల యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సమావేశాలు నిర్వహించగా సంబంధిత జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.రమణకుమార్ ఐపిఎస్, లా&ఆర్డర్ 1 డిసిపి డా॥శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ మరియు నగరంలో విధులు నిర్వహిస్తున్న ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, మహిళా మిత్ర కమిటీ సభ్యులు, ఆయా కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.**

-- xx --